నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
నిజామాబాద్-కామారెడ్డి
శుక్రవారం | ఆగస్టు 16, 2024 | www.navatelangana.com

విద్యుత్ సబ్‌స్టేషన్‌ను ముట్టడించిన రైతులు


మాట్లాడుతున్న రైతులు

నవతెలంగాణ-సదాశివనగర్

మండలంలోని పద్మాజివాడి సబ్‌స్టేషన్‌ను మండలంలోని మోడెగాం గ్రామానికి చెందిన రైతులు గురువారం ముట్టడించారు. అధికారుల నిర్లక్ష్యం వలన కరెంట్‌ను సక్రమంగా సరఫరా చేయడం లేదని ఆరోపించారు. విషయం తెలిసిన మండల విద్యుత్ ఏఈ ధర్మారెడ్డి సబ్‌స్టేషన్‌కు చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కరెంటు సమస్య తమ దృష్టికి రాలేదని, ఇప్పటి నుంచి కరెంట్ సమస్య లేకుండా చూస్తానని రైతులకు హామీనివ్వడంతో వారు శాంతించారు. ఈ ఆందోళనలో రైతులు పాల్గొన్నారు.

జాతీయ జెండాను ఆవిష్కరించిన కలెక్టర్


నివాళులర్పిస్తున్న కలెక్టర్

నవతెలంగాణ-కామారెడ్డి

జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంపై జాతీయ జెండాను జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ఆవిష్కరించారు. అనంతరం జెడ్పి కార్యాలయంపైన ఆయన జాతీయ జెండాను ఎగురవేశారు. ముందుగా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా ఉద్యోగులకు 78వ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఎందరో మహనీయుల త్యాగాల ఫలితంగా దేశానికి స్వాతంత్రం వచ్చిందని పేర్కొన్నారు. దేశం కోసం పోరాటం చేసిన మహనీయుల సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో చందర్, సిపిఓ రాజారాం, ఏవో మసూర్ అహ్మద్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ దయానంద్, జిల్లా భూగర్భ జలాల అభివద్ధి అధికారి సతీష్ యాదవ్, వ్యవసాయ అధికారిని భాగ్యలక్ష్మి, జిల్లాలోని వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ హయాంలో ప్రజాపాలన

- తెలంగాణ టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్‌రెడ్డి
- ఘనంగా 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ-కామారెడ్డి

కాంగ్రెస్ హయాంలో ప్రజాపాలన కొనసాగుతోందని.. తెలంగాణ రాష్ట్రంలో ప్రజాప్రభుత్వం కొలువుదీరిందని తెలంగాణ టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్‌రెడ్డి అన్నారు. గురువారం కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఇందిరాగాంధీ స్టేడియంలో 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్‌రెడ్డి హాజరై జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భారతదేశ స్వాతంత్ర్యం కోసం సాగిన మహెూద్యమంలో పాల్పంచుకున్న వారందరినీ స్మరించుకొని ప్రాణాలు సైతం త్యాగం చేసిన అమరవీరులందరికీ ఘనంగా నివాళు లర్పిస్తున్నానన్నారు. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం కొలువు తీరిందనీ తెలంగాణ రాష్ట్ర ప్రజలు తమ ఆశలు, ఆకాంక్షలు ఈ ప్రభుత్వంతోనే నెరవేరుతాయని విశ్వసిస్తున్నారన్నారు. స్వేచ్ఛ, సమాన అవకాశాలు, సామాజిక న్యాయం అందుబాటులో ఉండడానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం హయాంలో ప్రజా పాలన, ప్రజాపాలన సేవా కేంద్రాలు ప్రజావాణి తదితర కార్యక్రమాలను చేపట్టి ప్రజలకు పాలనను అందుబాటులోకి తెచ్చిందని వివరించారు. అనంతరం కామారెడ్డి జిల్లాలో వివిధ రంగాల్లో సాధించిన ప్రగతిని వివరించారు. వ్యవసాయం గురించి వివరిస్తూ జిల్లాలో సాధారణ వర్షపాతం కురిసిందని సాగు సాధారణ విస్తీర్ణం




జెండాను ఎగురవేస్తున్న తెలంగాణ టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్‌రెడ్డి

ఐదు లక్షల 1352 ఎకరాలు లక్ష్యం కాగా, మూడు లక్షల 80, వేల 727 ఎకరాలలో సాగు చేశారని తెలిపారు. 2 లక్షల రూపాయల పంట రుణమాఫీ తెలంగాణ ప్రభుత్వం గ్రామీణ ఆర్థిక వ్యవస్థను ప్రతిష్ట పరచడానికి వ్యవసాయ అభివృద్ధికి రైతుల సంక్షేమాన్ని మెరుగుపరచడానికి పంట రుణాల మాఫీని రైతులకు ఒక అత్యవసర పెట్టుబడిగా గుర్తించి రాష్ట్రంలో రైతుల కోసం పంట రుణమాఫీ 2024 పథకాన్ని అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని, అందులో భాగంగా కామారెడ్డి జిల్లాలో మొదటి విడతలు లక్ష రూపాయల రుణం మాఫీ కింద 49,540 కుటుంబాలకు 231 కోట్ల 12 లక్షలు రుణమాఫీ చేసినట్టు వివరించారు. రెండో విడతలో లక్ష యాభై వేల రూపాయల వరకు 24,816 రైతు కుటుంబాలకు 211 కోట్ల 71 లక్షల రూపాయల రుణమాఫీ చేసినట్టు తెలిపారు. వీటితోపాటు పంట నష్టపరిహారం, రైతు భరోసా, రైతు నేస్తం, వరి ధాన్యం కొనుగోలు, ఎరువులు, విత్తనాల పంపిణీ, రైతుబీమా, ఉద్యానవన శాఖ, మత్స్యశాఖ, పశుసంవర్ధక శాఖ, నీటిపారుదల శాఖ, మంజీరా (నాగమడుగు) ఎత్తిపోతల పథకం, కాళేశ్వరం ప్రాజెక్టు తదితర వాటి గురించి వివరించారు. అనంతరం అటవీశాఖ, ఆర్టీసీ, వైద్య, ఆరోగ్యశాఖ, ఫైర్ తదితర శాఖల శకటాలను ప్రదర్శించారు. జిల్లాలోని మాచారెడ్డి మండలంలోని ఇసాయిపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కేజీబీవీ పాఠశాల, పాల్వంచ మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కామారెడ్డి జిల్లా కేంద్రంలోని బీసీ వెల్ఫేర్ గురుకుల పాఠశాల విద్యార్థులు, గంజిల గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని విద్యార్థులు, గాంధారి మండలంలోని మధుర లంబాడా ఓరియో ఆధ్వర్యంలో నృత్య ప్రదర్శన పలువురిని ఆకర్షించింది. వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థినీ విద్యార్థులు సంస్కృతి కార్యక్రమాలను ప్రదర్శించి చూపరులను అలరించారు. అనంతరం వివిధ శాఖలలో ఉత్తమ సేవలందించిన ఉద్యోగులకు ప్రశంస పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో కామారెడ్డి ఎమ్మెల్యే తాటిపల్లి వెంకటరమణారెడ్డి, జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్, ఎస్‌పి సింధూ శర్మ, కామారెడ్డి మున్సిపల్ చైర్‌పర్సన్ గడ్డం ఇందుప్రియ, అధికారులు ప్రజలు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారంలో ముందుంది

- స్వాతంత్ర్య దినోత్సవ సంబురాల్లో రాష్ట్ర ఖనిజ అభివృద్ధి సంస్థ చైర్మన్ ఈరవత్రి అనిల్
- ఉత్సాహభరితంగా చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు


జెండావందనం చేస్తున్న ఈరవత్రి అనిల్, తదితరులు

నవతెలంగాణ-కంఠేశ్వర్

'రాష్ట్ర ప్రభుత్వం ప్రజాసమస్యల పరిష్కారంలో ముందుంది. ప్రజా ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాల మేరకు అభయహస్తం హామీలను ఒక్కొక్కటిగా అధికారంలోకి వచ్చిన 48 గంటల నుంచే అమలు చేయడం ప్రారంభించింది. ఇందిరమ్మ గ్రామసభలు నిర్వహించి ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించి పథకాలు అమలు చేస్తున్నాం.' అని రాష్ట్ర ఖనిజ అభివృద్ధి సంస్థ చైర్మన్ ఈరవత్రి అనిల్ అన్నారు. గురువారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అట్టహాసంగా జరిగాయి. ముఖ్య అతిథిగా రాష్ట్ర ఖనిజ అభివృద్ధి సంస్థ చైర్మన్ అనిల్ ఈరవత్రి విచ్చేసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అంతకుముందు పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించిన చైర్మన్ అనిల్, పుర ప్రముఖులను, అధికార అనధికారులను కలిసి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లా ప్రగతి నివేదికను వివరిస్తూ ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. 'రాష్ట్రంలో ఆడపడుచులు, ట్రాన్స్‌జెండర్లకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని ప్రభుత్వం అమలు చేస్తోంది. మహిళలు పైసా ఖర్చు లేకుండా రాష్ట్రంలో ఎక్కడి నుంచి ఎక్కడికైనా ఉచితంగా ప్రయాణించే సౌలభ్యం ఈ పథకం ద్వారా లభిస్తోంది. రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాన్ని మరింత పకడ్బందీగా అమలు చేయడంతో పాటు, ఈ పథకం కింద పేదలకు కార్పొరేట్ వైద్యాన్ని అందించాలన్న లక్ష్యంతో, రాజీవ్ ఆరోగ్యశ్రీ వైద్య పరిమితిని 5లక్షల రూపాయల నుంచి 10 లక్షల రూపాయలకు పెంచి అమలు చేస్తున్నాం. ఈ పథకం వల్ల నిజామాబాద్ జిల్లాలో 21,534 మంది పేదలు చికిత్సలు పొందగలిగారు. నిరుపేదలు ప్రతి ఒక్కరికీ సొంత ఇంటి కల నిజం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. ఈ లక్ష్యాన్ని సాధించే క్రమంలో ఇందిరమ్మ ఇళ్ళ పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలుపరుస్తోంది. ఈ పథకం కింద ఈ ఒక్క సంవత్సరంలోనే 4లక్షల 50 వేల గృహాలు నిర్మించ తలపెట్టాం. నానాటికీ పెరుగుతున్న ధరల ప్రభావం పేద ప్రజలపై పడరాదన్న సంకల్పంతో మహాలక్ష్మి పథకం కింద కేవలం రూ.500లకే వంట గ్యాస్ సరఫరా చేసే కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తోంది. ఈ పథకం కింద నిజామాబాద్ జిల్లాలో 2,25,992 కుటుంబాలకు లబ్ది చేకూరుతోంది.' అని ఆయన తెలిపారు. వివిధ శాఖల ద్వారా అమలవుతున్న కార్యక్రమాలు, సాధించిన ప్రగతిని తెలిపేలా కొనసాగిన శకటాల ప్రదర్శనను తిలకించారు. వ్యవసాయ, జిల్లా పంచాయతీ విభాగం, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, ఉత్తర తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ, పౌర సరఫరాల శాఖ, వైద్యారోగ్యం తదితర శాఖల ఆధ్వర్యంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు, కార్యక్రమాల గురించి తెలియజేస్తూ, ఆకట్టుకునే రీతిలో శకటాల ప్రదర్శన కొనసాగింది. అనంతరం ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు బహూకరించారు. వివిధ పథకాల కింద మంజూరు చేసిన ఆర్థిక సహాయాన్ని లబ్ధిదారులకు పంపిణీ చేశారు. పంద్రాగస్టు వేడుక సందర్భంగా చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆహుతులను అలరింపజేశాయి. ఎదనిండా దేశ భక్తిని నింపుకుని జాతీయ స్ఫూర్తి పెంపొందేలా ఆకట్టుకునే రీతిలో సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించి ఆహుతుల మన్ననలు అందుకున్నారు. మోపాల్, నందిపేట్ కస్తూర్బా పాఠశాలల బాలికలతో పాటు నవీపేట్ జెడ్పి హై స్కూల్ విద్యార్థులు దేశభక్తి గేయాలపై ఎంతో అలవోకగా చూడచక్కని రీతిలో ప్రదర్శనలు చేశారు. ఈ సందర్భంగా చిన్నారులను ముఖ్య అతిథి అనిల్, జిల్లా ఉన్నతాధికారులు ప్రత్యేకంగా అభినందిస్తూ, బహుమతులు ప్రదానం చేశారు. ఈ వేడుకల్లో నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు అరవింద్ ధర్మపురి, ఎమ్మెల్యేలు ధన్‌పాల్ సూర్యనారాయణ, ఆర్.భూపతిరెడ్డి, పైడి రాకేష్‌రెడ్డి, నగర మేయర్ నీతూకిరణ్, డీసీసీబీ చైర్మన్ రమేష్‌రెడ్డి, రాష్ట్ర సహకార ఫెడరేషన్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి, ఐడీసీఎంఎస్ చైర్మన్ తారాచంద్, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్, జిల్లా జడ్జి కె.సునీత, అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, నగర పాలక సంస్థ కమిషనర్ ఎం.మకరంద్, ట్రైనీ కలెక్టర్ సంకేత్, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్, ఆర్మూర్ ఆర్డీఓ రాజాగౌడ్ అన్ని శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది, స్వాతంత్ర్య సమరయోధులు, ప్రజలు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.


నృత్యాలు చేస్తున్న విద్యార్థులు


స్టాల్‌లను సందర్శిస్తున్న పటేల్ రమేష్‌రెడ్డి


గౌరవ వందనం స్వీకరిస్తున్న ఈరవత్రి అనిల్


గొడుగులతో విద్యార్థుల నృత్యం

పోచారం నీటి విడుదల


నీటిని విడుదల చేస్తున్న అధికారులు

నవతెలంగాణ-నాగిరెడ్డిపేట్

మండలంలోని పోచారం ప్రాజెక్టు నీటిని గురువారం విడుదల చేశారు. ఈ సందర్భంగా 200 క్యూసెక్కుల నీటిని దిగువకు వదిలినట్టు ఇరిగేషన్ డిఈఈ వెంకటేశ్వర్లు తెలిపారు. ఖరీఫ్ పంటలకు నీటిని విడుదల చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. నాగిరెడ్డిపేట్ ఎల్లారెడ్డి రెండు మండలాల రైతుల కొరకు నీటిని విడుదల చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం ప్రాజెక్టులో 16 అడుగుల నీరు నిల్వ ఉన్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఎల్లారెడ్డి ఆర్‌డిఓ ప్రభాకర్, ఎస్సీ విద్యావతి, సిఈ శ్రీనివాస్, ఈఈ మల్లేష్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీధర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి దివిటి కిష్టయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రామచంద్రారెడ్డి, తాండూరు సొసైటీ చైర్మన్ ఆకిడి గంగారెడ్డి, నాగిరెడ్డిపేట్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ వాసు రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు లక్ష్మణ్ రాగూర్, ఇమామ్, వెంకటరామిరెడ్డి, కిరణ్, బాల్రెడ్డి, ఎంపీడీవో ప్రభాకర్ చారి పాల్గొన్నారు.

మూడు కిలోమీటర్లు నడిస్తేనే బడి


నడిచి వెళ్తున్న చిన్నారులు

నవతెలంగాణ-రామారెడ్డి

గిరిజన విద్యార్థులు బడికి వెళ్లాలంటే ప్రతిరోజు మూడు కిలోమీటర్లు నడిచి వెళ్లి, మూడు కిలోమీటర్లు నడిచి రావలసిన పరిస్థితులు నెలకొన్నాయి. తద్వారా విద్యార్థులకు ఇబ్బందిగా మారింది. గిరిజన తండాలను గ్రామపంచాయతీలుగా ప్రకటించి, పంచాయతీల ద్వారా పరిపాలన సాగినా.. సమస్యల పరిష్కారం కాకపోవడంతో గిరిజనులు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు.

మండలంలోని జగదాంబ తండా పంచాయతీ పరిధిలోని పకీర తండాలో 20 కుటుంబాలు నివాసం ఉంటున్నాయి. తండా నుంచి దాదాపు అర్ధ కిలోమీటర్ దూరంలో ఉన్న ఘనపూర్ పాఠశాలకు వెళ్లడానికి రోడ్డు నిర్మాణం లేక, మూడు కిలోమీటర్ల దూరంలో ఉన్న రెడ్డిపేట పాఠశాలకు విద్యార్థులు కాలినడకన వెళ్లి విద్యను అభ్యసిస్తున్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి పకీర తాండ నుంచి ఘన్పూర్ వరకు రోడ్డు నిర్మాణం చేపట్టాలని తండావాసులు కోరుతున్నారు.

పేదలు పేదలుగానే ఉంటున్నారు..

- వనరులున్నా.. అభివృద్ధి చెందలేకపోతున్నాం..
- అభివృద్ధిని మరిచి.. వివాదంలోకి యువత
- మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి


మాట్లాడుతున్న ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి

నవతెలంగాణ-బాన్సువాడ (నసురుల్లాబాద్)

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను పేద ప్రజలకు చేరేలా చూడాలని, దేశం, రాష్ట్రంలో అన్ని వనరులు ఉన్నప్పటికీ ఆర్థిక అభివృద్ధి చెందలేకపోతున్నారని, అందుకు పేద వాళ్లు పేదలుగానే ఉంటున్నారని, గ్రామస్థాయిలో పాలకుల్లో, అధికారుల్లో మార్పులు వస్తేనే పేదవాడు ఆర్థికంగా అభివృద్ధి చెందుతారని మాజీ స్పీకర్, మాజీ మంత్రి, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. గురువారం బాన్సువాడ పట్టణంలో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జాతీయ త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించిన అనంతరం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. మన రాష్ట్రంలో అన్ని రకాల వనరులు ఉన్నప్పటికీ ఇంకా ఆర్థిక అభివృద్ధిలో వెనుక ఉందన్నారు. ఇజ్రాయిల్ చిన్న దేశంలో ఎలాంటి వనరులు లేకపోయినా నేడు వ్యవసాయం, సాంకేతిక పరిజ్ఞానంతో ప్రపంచంలోనే ఆదర్శంగా నిలుస్తుందన్నారు. ఇలా జపాన్, సింగపూర్ దేశాల్లో కనీస వనరులు లేకపోయినా నేడు ఆ దేశాలు ఎంతో ముందంజలో ఉన్నాయని వివరించారు. మన రాష్ట్రంలో అన్నీ సౌకర్యాలు ఉన్నప్పటికీ అభివృద్ధి చెందడంలో వెనుక ఉన్నామని, దేశంలో ఉన్న యువకులు ఎలా అభివృద్ధి చెందాలనే ఆలోచన మర్చిపోతున్నారని అన్నారు. కొత్త కొత్త ఆలోచనలతో పనులు చేస్తేనే అభివృద్ధి చెందుతామన్నారు. బాన్సువాడ నియోజకవర్గ అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తూనే ఉన్నానని బాన్సువాడ నియోజకవర్గ రాష్ట్రంలోనే ఆదర్శంగా నిలిచిందన్నారు. ఏ నియోజకవర్గంలో లేనంతగా బాన్సువాడ నియోజకవర్గంలో 11వేల డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, అభివృద్ధి కోసం 50 కోట్లతో బాన్సువాడ నియోజకవర్గం అభివృద్ధి చేసినట్టు వివరించారు. బాన్సువాడ నియోజకవర్గంలో అత్యధిక సౌకర్యాలతో ప్రభుత్వాసుపత్రి విద్యార్థుల ఉపాధి అవకాశాల కొరకు బాన్సువాడలో నర్సింగ్ కాలేజ్, రుద్రూర్‌లో ఫుడ్ టెక్నాలజీ, కాలేజీలను ఏర్పాటు చేశామని వివరించారు. అక్కడక్కడ సభలకు, సమావేశాలకు వెళ్ళినప్పుడు ఇండ్లు, నివాస స్థలం, పెన్షన్ కావాలని పేదవారు దరఖాస్తు ఫారాలు తీసుకొని వస్తుంటే బాధగా ఉంటుందన్నారు. పేదవారి కోసం సంక్షేమ పథకాలు అందిస్తే ఇందులో కొందరు అధికారులు, పైరవీకారులు కలిసి ఉన్నత వర్గాలకు వారికి నచ్చిన వారికి సంక్షేమ పథకాలు అందించడం సరికాదన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులకు అందేలా అధికారులు, ప్రభుత్వ సిబ్బంది, గ్రామస్థాయి ప్రజాప్రతినిధులు సమిష్టిగా పూర్తిస్థాయిలో విచారణ జరిపి సంక్షేమ పథకాలు పేదవారికి అందేలా చర్యలు చేపట్టాలని అన్నారు. కార్యక్రమంలో బాన్సువాడ మున్సిపల్ చైర్మన్ గంగాధర్, నాయకులు అంజిరెడ్డి, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వివాదంలో చిక్కుకున్న ఆర్డీఓ

- ఆర్డీఓ చెప్పులు మోసిన చిరుద్యోగి



నవతెలంగాణ-బాన్సువాడ(నసురుల్లాబాద్)

బాన్సువాడ ఆర్డిఓ విషయంలో హాట్‌హాట్‌గా ఆరోపణలు వస్తున్నాయి. ఇందులో భాగంగా గురువారం స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా బాన్సువాడ పట్టణంలోని ఆర్డిఓ కార్యాలయం ఎదుట జెండా ఆవిష్కరణ చేస్తుండగా ఆర్డీవో రమేష్ రాథోడ్ తన బూట్లతో జెండా గద్దె వరకు వెళ్లగా బూట్లతో జెండా ఎగురవేయవద్దని సిబ్బంది సూచించడంతో గద్దె పక్కన బూట్లు తీసివేశారు. అక్కడే ఉన్న ఆర్డిఓ సబార్డినేటర్ ఆ బూట్లను తీసి పట్టుకున్నారు. బూట్లను కొద్దిసేపు చేత్తో మోసి.. తరువాత పక్కన పెట్టారు. అక్కడి ఉన్నవారంతా అవాక్కయ్యారు. పెద్దసారు బూట్లు పట్టుకోవడం ఏమిటని ముక్కున వేలేసుకున్నారు. దీంతో బాన్సువాడ ఆర్డీవో మరో వివాదంలో చిక్కుకున్నట్టు అయ్యింది. జాతీయ జెండా ఎగురవేసే ఆ సమయంలో తన బూట్లను బయట విడిచి పెట్టకుండా, జెండా గద్దె వరకు బూట్లతో రావడం, కిందిస్థాయి సిబ్బంది బూట్లు పట్టుకోవడంతో వివాదానికి చోటుచేసుకుంది. బుధవారం బాన్సువాడ డివిజన్ పరిధిలో ఖాళీగా ఉన్న రేషన్ డీలర్ల నియామకంలో అవినీతి అక్రమాలు జరిగాయంటూ కొందరు ధర్నా చేశారు. అలాగే ఇంటర్వ్యూల పేరుతో దరఖాస్తుదారులను దగా చేశారంటూ ఇందులో ఆర్డీవో పాత్ర ఉందంటూ ఆరోపణలు చేశారు. నేడు ఆర్డీవో చెప్పులు మోసిన చిరుద్యోగి సోషల్ మీడియాలో వైరల్ అయింది. దీంతో ఆర్డీవో వివాదంలో చిక్కుకున్నట్టు అయ్యింది.

దేశ సంపద కార్పొరేట్లకు..

- దోచిపెడుతున్న పాలకులు
- ప్రజా సంఘాల నాయకుల వెల్లడి



మాట్లాడుతున్న నాయకులు

నవతెలంగాణ-కంఠేశ్వర్

దేశంలోని సహజ వనరులను, ప్రజాసంపదను స్వాతంత్ర్యానికి పూర్వం బ్రిటిష్ వారు దోచుకెళ్తే దాన్ని కాపాడుకోవడానికి స్వాతంత్ర్య ఉద్యమంలో అనేక మంది ప్రాణాలు త్యాగం చేసి పోరాడి సాధించుకున్న దేశంలో నేటి పాలకులు కొద్దిమంది కార్పొరేట్ శక్తులకు సంపదను దోచిపెడుతున్నారని ప్రజా సంఘాల నాయకులు విమర్శించారు. కార్పొరేట్ శక్తులకు సంపదను దోచిపెట్టే విధానాలను నిరసిస్తూ కేంద్ర కార్మిక సంఘాలు, రైతు కూలి సంఘాలు బుధవారం రాత్రి భగత్ సింగ్ విగ్రహం వద్ద క్యాండిల్ ప్రదర్శన నిర్వహించారు. గో బ్యాక్ బిజెపి, క్విట్ ఇండియా కార్పొరేట్ అనే నినాదాలతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు రమేష్‌బాబు, ఎస్కేయం నాయకులు ప్రభాకర్, ఏఐటీయూసీ నాయకులు సుధాకర్, ఐఎఫ్‌టీయూ నాయకులు భూమయ్య మాట్లాడుతూ.. ఎన్నో త్యాగాలతో సామ్రాజ్యవాదం బ్రిటీష్ దోపిడీకి వ్యతిరేకంగా పోరాడి సాధించుకున్న స్వాతంత్ర్య దేశంలో ఫలాలను ప్రజలకు అందకుండా ప్రజా సంపదను, సహజ వనరులను, ప్రభుత్వ రంగ సంస్థలను, అన్నింటిని కొద్దిమంది కార్పొరేట్ కంపెనీలకు దారాదత్తం చేస్తూ, ప్రజలపైన విపరీతమైన భారాలను మోపటమే కాకుండా ఉపాధి అవకాశాలను తగ్గించి ప్రజలను మరింత దారిద్రంలోకి, పేదరికంలోకి నెట్టివేస్తున్నారని అన్నారు. కార్పొరేట్ కంపెనీలకు లాభాలు పెంచే విధంగా పారిశ్రామిక రంగంలో కార్మిక చట్టాలను మార్చడంతో పాటు, వ్యవసాయ రంగంలో రైతుల గిట్టుబాటు ధరలేకుండా కార్పొరేట్ వ్యవసాయ విధానాన్ని ప్రోత్సహించటంతో పాటు విద్య వైద్యం అందించటానికి ప్రభుత్వం నిధులను కేటాయించకుండా కార్పొరేట్ పరం చేయటం మూలంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ప్రజల సమస్యలు పరిష్కారం చేయటంలో ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహిస్తున్నాయని తెలిపారు. వాటి నుంచి ప్రజల దృష్టిని మరల్చడం కోసం జాతీయతాభావం పేరుతో ప్రజల్లో విద్వేషాలను పెంచి తమ రాజకీయ ప్రయోజనాలను కాపాడుకుంటున్నారని అందువల్ల ప్రజలందరూ వ్యతిరేకంగా కార్పొరేట్ దోపిడీని నిలువరించటానికి స్వాతంత్ర ఉద్యమ స్ఫూర్తితో క్విట్ ఇండియా నినాదం ఆదర్శంగా క్విట్ బిజెపి క్విట్ కార్పోరేట్ అనే నినాదంతో ముందుకు పోవాలని వారు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు పెద్ది వెంకట్‌రాములు, గంగారాం, సంఘం నాయకులు వెంకటేష్, సాయిరెడ్డి, గంగాధర్, కార్మిక సంఘం నాయకులు రాములు, నర్సింగ్‌రావు, శివకుమార్, ఐద్వా నాయకులు సుజాత, ప్రజానాట్యమండలి నాయకులు సిర్ప లింగం, విద్యార్థి సంఘం నాయకులు విగ్నేష్ తదితరులతో పాటు సిఐటియు, ఏఐటీయూసీ, ఐఎఫ్‌టియు, కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

అంగన్వాడీ కేంద్రంలో జాతీయ జెండా ఆవిష్కరణ

నవతెలంగాణ-నిజామాబాద్



నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని చంద్ర శేఖర్ కాలనీలో అంగన్ వాడి కేంద్రం-02 లో స్వాతంత్ర దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. అంగన్వా డీ టీచర్ లలిత 78వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని భారతీయ సంస్కతి సంప్రదాయాలను ప్రతిబింబించే విధంగా ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. ఆయమ్మ ప్రసన్న లక్ష్మి కాలనీ వాసులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

స్వాతంత్ర్య దినోత్సవం నాడూ.. మద్యం షాపులు ఓపెన్

నవతెలంగాణ-నిజాంసాగర్

మండల కేంద్రంలోని పలు గ్రామాలలో ఆగస్టు 15 నిబంధనలను బేఖతార్ చేస్తూ కొందరు నిర్వాహకులు బెల్ట్ షాపులను గురువారం సాయంత్రం తెరిచారు. స్వాతంత్ర్యం తీసుకొచ్చిన రోజును పురస్కరించుకొని ఆ రోజు హింసను ప్రేరేపించకూడదన్న ఉద్దేశ్యంతో మద్యం, మాంసం అమ్మకాలను నిషేధించింది ప్రభుత్వం. కానీ కొందరు ఆ నిబంధనలను పక్కన పెట్టి పలు గ్రామాలలో బెల్ట్ షాపుల నిర్వాహకులు విచ్చలవిడిగా మద్యాన్ని విక్రయించారు. ఆగస్టు 15న సైతం మద్యం విక్రయించడంతో పలు గ్రామాలలోని మహిళలు ఆగ్రహం వ్యక్తం చేశారు.

మువ్వన్నెల రెపరెపలు

- ఘనంగా 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు
- గ్రామాల్లో విద్యార్థులతో ర్యాలీలు
- దేశనాయకుల వేషాధారణలతో అలరించిన చిన్నారులు

నవతెలంగాణ-విలేకరులు

నిజామాబాద్ జిల్లాలో 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు, పంచాయతీ కార్యాలయాల్లో ప్రత్యేక అధికారులు జెండాలను ఎగురవేశారు. పార్టీ కార్యాలయాలవద్ద జిల్లా అధ్యక్షులు జెండాలను ఎగురవేశారు. స్వతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని గ్రామాల్లో పాఠశాలల విద్యార్థులతో ర్యాలీలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వాతంత్ర సమరయోధులు, దేశ నాయకుల వేషాధారణలతో ర్యాలీలో పాల్గొన్న చిన్నారులు అలరించారు. గ్రామాల్లో కుల సంఘ భవనాలు యువజన సంఘాల కార్యాలయాల వద్ద జాతీయ పతాకాన్ని ఎగురవేశారు.



నిజామాబాద్ సిటీ : జెండా ఎగరవేస్తున్న కలెక్టర్



కంఠేశ్వర్ :కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో



బాల్కొండ : ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో



బాల్కొండ :శాంభవి స్కూల్‌లో..



ధర్పల్లిలో..



కంఠేశ్వర్ : బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో



నిజామాబాద్‌సిటీ :ఐడిసిఎంఎస్‌లో



భీంగల్ రూరల్ : జగిర్యాల్ గ్రామంలో



డిచ్‌పల్లి : ఏడో బెటాలియన్‌లో..



మాక్లూర్ :ఎంపిడిఓ కార్యాలయంలో



నిజామాబాద్ సిటీ: శ్రీచైతన్యలో



కంఠేశ్వర్:జీజీహెచ్‌లో



నిజామాబాద్ :మున్సిపల్ కార్యాలయంలో



నిజామాబాద్‌సిటీ : బిజెపి కార్యాలయంలో



డిచ్‌పల్లి : టీయూలో



కంఠేశ్వర్ : బీఆర్ఎస్ కార్యాలయంలో



భీంగల్‌లో..



డిచ్‌పల్లి: ఇందల్‌వాయి మండలంలోని లోలం గ్రామంలో..



మోపాల్: ఎంపిడిఓ కార్యాలయంలో



సిరికొండ : పిఎసిఎస్‌లో..



నిజామాబాద్ సిటీ : లండన్ కిడ్స్‌లో



కంఠేశ్వర్ :సిపి కార్యాలయంలో



నిజామాబాద్‌సిటీ:మెడికల్ కళశాలలో..



నిజామాబాద్ సిటీ : ఎన్‌డిసిసిబి కార్యాలయంలో



నిజామాబాద్ సిటీ : బైక్ ర్యాలీలో పాల్గొన్న మహిళలు



కమ్మర్‌పల్లి : ఫారెస్ట్ ఆఫీస్‌లో



ఆర్మూర్ : క్షత్రియ స్కూల్లో..



నిజామాబాద్ సిటీ : బ్రిలియంట్ స్కూల్‌లో



మోర్తాడ్‌లో ..



ముప్కాల్ : తహసీల్దార్ కార్యాలయంలో

చదివితేనే బంగారు భవిష్యత్తు

- ఎడపల్లి కెనరా బ్యాంక్ మేనేజర్ సునీల్ కుమార్

నవతెలంగాణ-ఎడపల్లి


ఉపకార వేతనాల చెక్కులతో విద్యార్థులు

విద్యార్థులు చదివితేనే బంగారు భవిష్యత్తు ఉంటుందని ఎడపల్లి కెనరా బ్యాంక్ బ్రాంచ్ మేనేజర్ సునీల్ కుమార్ అన్నారు. గురువారం 78వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎడపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. పాఠశాలలో పలు బాల బాలికలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థులకు మంజూరైన ఉపకార వేతనాల చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాయిలు, సాయిబాబా, ఆలయ వ్యవస్థాపకులు వెంకటేశ్వరశర్మ, అసిస్టెంట్ మేనేజర్, ఫీల్డ్ ఆఫీసర్ తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ విద్యార్థులకు స్కాలర్‌షిప్ అందజేత

నవతెలంగాణ-భిక్కనూర్


స్కాలర్‌షిప్ అందజేస్తున్న దృశ్యం

భిక్కనూర్ పట్టణంలోని కెనరా బ్యాంక్ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విద్యా జ్యోతి స్కాలర్‌షిప్ పథకంలో భాగంగా ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న ఎస్సీ, ఎస్టీ విద్యార్థినిలు చదువులో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి స్కాలర్‌షిప్ అందజేసినట్టు కెనరా బ్యాంక్ మేనేజర్ రవికుమార్ తెలిపారు. 78వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో చదువులో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఎస్సీ ఎస్టీ విద్యార్థినీలకు స్కాలర్‌షిప్ చెక్కును అందజేశారు. కార్యక్రమంలో బ్యాంక్ ఫీల్డ్ ఆఫీసర్ నితీన్ కుమార్ పటేల్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనాథ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామస్తులు పాల్గొన్నారు.

ఎగిరిన మువ్వన్నెల జెండా

ఘనంగా 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను గురువారం ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించి జెండా వందనం చేశారు. ప్రభుత్వ, ప్రయివేటు కార్యాలయాలతో పాటు.. పాఠశాలలు, కుల సంఘాలు, రాజకీయ పార్టీల కార్యాలయాల వద్ద జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జెండావందనం చేశారు.

- నవతెలంగాణ-విలేకరుల బృందం


కామారెడ్డి : జెండాను ఆవిష్కరిస్తున్న ఎస్పీ సింధూ శర్మ


భిక్కనూర్: బస్వాపూర్‌లో జెండావిష్కరణ


గాంధారి: జెండావందనం చేస్తున్న విద్యార్థులు, పోలీసులు


భిక్కనూర్: సిద్ధార్థ స్కూల్‌లో..


నిజామాబాద్‌సిటీ : రామకృష్ణ విద్యానికేతన్ ఆధ్వర్యంలో తిరంగా ర్యాలీ..


కామారెడ్డి: అటవీ శాఖ ఆధ్వర్యంలో శకటం


బిచ్కుంద : జెండావందనం చేస్తున్న సిఐ జగడం నరేష్


బోధన్: ఆర్‌డిఓ కార్యాలయంలో జెండావందనం చేస్తున్న ఆర్డీవో


కామారెడ్డి : దేవునిపల్లిలోని డబుల్ బెడ్‌రూంల వద్ద


నిజాంసాగర్ : ఓ పాఠశాలలో విద్యార్థుల పరేడ్


రామారెడ్డి : పోలీస్‌స్టేషన్‌లో..


వర్ని : వడ్డేపల్లి పాఠశాలలో..


బాన్సువాడ: ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో..


పిట్లం : తహసీల్దార్ కార్యాలయంలో


ఎడపల్లి : తహసీల్దార్ కార్యాలయంలో..


నాగిరెడ్డిపేట్ : కాంగ్రెస్ ఆధ్వర్యంలో జెండావిష్కరణ


దోమకొండ : జెండావందనం చేస్తున్న పలువురు


సదాశివనగర్ : జెండావందనం చేస్తున్న పలువురు


ఎల్లారెడ్డి: కాంగ్రెస్ ఆధ్వర్యంలో జెండావందనం


కామారెడ్డి : జెండాను ఆవిష్కరిస్తున్న కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి


లింగంపేట్ : తహసీల్దార్ కార్యాలయంలో..


నాగిరెడ్డిపేట్: మండల పరిషత్ కార్యాలయం వద్ద..


పోతంగల్ : స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణలో చిన్నారులు


కామారెడ్డి (మాచారెడ్డి) : కేజీబీవీ విద్యార్థుల విన్యాసాలు


ఎల్లారెడ్డి: హోవార్డ్ పాఠశాలలో..


బోధన్: ఇందూర్ హైస్కూల్‌లో..

గ్రామస్థాయి అధికారులకు సన్మానం

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి



మండలంలోని తొర్లికొండ గ్రామంలోని గ్రామస్థాయి అధికారులను సన్మానించినట్టు కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. 78వ స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా గురువారం తొర్లికొండ గ్రామానికి నిరంతరం సేవలందిస్తున్న గ్రామపంచాయతీ సిబ్బంది, ఆరోగ్య కార్యకర్తలు, ఆశ వర్కర్స్, అంగన్ వాడి టీచర్స్, మహిళా సంఘం సిఏలను గ్రామ కాంగ్రెస్ పార్టీ తరఫున సన్మానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ఇరిగేషన్ కార్యాలయంలో ఎగురని జెండా

నవతెలంగాణ-మాక్లూర్



మండల కేంద్రంలో గల ఇరిగేషన్ కార్యాలయంలో ఏఇ దివ్యభారతి జెండాను ఎగురవేయలేదు. జెండాను ఎందుకు ఎగురవేయలేదని అడుగగా తనకు ఉన్న ప్రత్యేక అధికారి గ్రామాల్లో ఎగురవేశానని సమాధానం ఇచ్చారు. తాను కార్యాలయంకు వెళ్లడం లేదని, తనకేం తెలియదని, ఆఫీస్ మెయింటైన్ చేయడం లేదని ఫోన్ కట్ చేశారు. కార్యాలయం ముందు మహాత్మా గాంధీ ఫొటో పెట్టి కొబ్బరికాయ కొట్టి పెట్టారు. జాతిపిత ఫొటో సరిగ్గా లేదు. జెండా ఎగురవేయాలేదు. సంబంధిత అధికారి సరిగ్గా సమాధానం ఇవ్వడం లేదు.

క్యాన్సర్ స్క్రీనింగ్ టెస్ట్‌ల క్యాంప్‌ను వినియోగించుకోండి



మాట్లాడుతున్న రాంమోహన్‌రావు

నవతెలంగాణ-కంఠేశ్వర్

ఇందూరు క్యాన్సర్ హాస్పిటల్, జిల్లా కేంద్ర ఆసుపత్రి నిజామాబాద్ సంయుక్తంగా ఈనెల 16న శుక్రవారం 50 సంవత్సరాలు దాటిన వారికీ కాన్సర్ స్క్రీనింగ్ క్యాంపు ఏర్పాటు చేసినట్లు తెలంగాణ ఆల్ పెన్షనర్స్, రిటైర్డ్ పర్సన్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు రామ్మోహన్ రావు తెలిపారు. ఈ మేరకు గురువారం సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. మగవారికి, స్త్రీలకు బ్లడ్ టెస్ట్, అల్ట్రా సౌండ్,ఈ సి జి ,రొమ్ము క్యాన్సర్, గర్భసంచి క్యాన్సర్లకు పరీక్షలు చేస్తారని తెలిపారు. ఈ సదుపాయాన్ని వినియోగించుకోవాలని సీనియర్ పౌరులకు విజ్ఞప్తి చేశారు. మీతోపాటు కుటుంబ సభ్యులు, స్నేహితులకు సమాచారం ఇచ్చి ఈ క్యాంపును వినియోగించుకునే విధంగా చూడాలని కోరారు. క్యాంపు ఇందూరు క్యాన్సర్ హస్పిటల్ మాధవ్ నగర్‌లో ఉదయం 8 గంటల నుండి క్యాంపు ప్రారంభం అవుతుందన్నారు. వేలాది రూపాయల విలువైన స్క్రీనింగ్ టెస్ట్ లు ఉచితంగా చేస్తారని తెలిపారు. నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ప్రతిమా రాజ్, ప్రముఖ యూరాలజిస్ట్ డాక్టర్ గుట్ట శ్రీనివాస్, డాక్టర్ సూరి తదితర వైద్య బందం నేతత్వంలో ఈ క్యాంపును నిర్వహిస్తారని తెలిపారు. ఈవీఎల్ నారాయణ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్‌గా, కే రామ్మోహన్‌రావు జిల్లా అధ్యక్షులు తెలంగాణ ఆల్ పెన్షనర్స్, రిటైర్డ్ పర్సన్ అసోసియేషన్ వ్యవహరిస్తారన్నారు.వచ్చేటప్పుడు ప్రతి ఒక్కరూ ఆధార్ కార్డును తీసుకొని రావాలని సూచించారు.

మామిడిపల్లి ఉన్నత పాఠశాలకు

50 వేల విలువగల ఆట వస్తువులు వితరణ

నవతెలంగాణ-ఆర్మూర్

మున్సిపల్ పరిధిలోని మామిడిపల్లి ఉన్నత పాఠశాలకు ప్రముఖ వ్యాపారవేత్త ఏనుగు దయానంద్ రెడ్డి ఆధ్వర్యంలో 50 వేల విలువగల ఆట వస్తువులను వితరణ చేసినట్టు ప్రధానోపాధ్యాయులు రవీందర్ గురువారం తెలిపారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ క్రీడా దుస్తులు, వాలీ బాల్స్, కోకో ఫోన్స్ ఇవ్వడం అభినందనీయమని అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పిఈటి రాజేశ్వర్ పాల్గొన్నారు.

పోలీసుల ఆధీనంలో పోలీస్ పరేడ్ మైదానం

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ మైదానంలో గురువారం స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని పోలీసులు పోలీస్ పరేడ్ మైదానంను పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్ ఆదేశాల మేరకు తమ ఆధీనంలోకి తీసుకున్నారు. పోలీస్ పరేడ మైదానంలో జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో భాగంగా ఏలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పరేడ్ మైదానం చుట్టూ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. పోలీస్ పరేడ్ మైదానంలోకి వచ్చేవారిని పోలీస్ సిబ్బంది చెక్ చేసి క్షుణ్ణంగా పరిశీలించి లోనికి అనుమతించారు. డాగ్ స్క్వాడ్, బాంబ్ స్క్వాడ్, సిబ్బంది ఆధ్వర్యంలో నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని పలు ప్రాంతాలలో తనిఖీలు సైతం నిర్వహించారు. బందోబస్తును నిజామాబాద్ ఏఆర్ ఏసీపీ నాగయ్య నిజామాబాద్ ఏసీపీ రాజ వెంకట్ నేతత్వంలో సిబ్బంది తదితరులు నిర్వహించారు. నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా ఎక్కడ కూడా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేశారు.

సహకారాన్ని అందించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు

- ఎస్ఐ రాజశేఖర్

నవతెలంగాణ కమ్మర్ పల్లి



తన విధి నిర్వహణలో సహకారాన్ని అందించిన ప్రతిఒక్కరికీ మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియజేస్తున్నానని ఎస్ఐ రాజశేఖర్ పేర్కొన్నారు. బదిలీపై బోధన్ రూరల్ పోలీస్ స్టేషన్‌కి వెళ్తున్న ఆయన ఈ మేరకు గురువారం సోషల్ మీడియాలో మండల ప్రజలకు ధన్యవాదాలు తెలియజేస్తూ ప్రకటన వెలువరించారు. రెండు సంవత్సరాల 10నెలల కాలంలో తన విధులకు అన్ని విధాలా సహకారాన్ని అందించిన ప్రతీ ఒక్కరికీ మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలుపుతున్నానని పేర్కొన్నారు. మండల ప్రజలకు, నాయకులకు, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులకు, యువతకు, అధికారులందరికీ ఆయన కతజ్ఞతలు తెలిపారు. గురువారం కమ్మర్ పల్లి పోలీస్ స్టేషన్ నుండి రిలీవ్ అవుతున్నట్లు ఎస్ఐ రాజశేఖర్ పేర్కొన్నారు.

కుర్చీలు, నోట్ బుక్స్ అందజేత

నవతెలంగాణ-ధర్పల్లి

మండలంలోని మైలారం గ్రామంలో గురువారం 78వ స్వతంత్రదినోత్సవం పురస్కరించుకొని గ్రామంలోని చేయూత మైలారం - యువ సైన్యం అనే స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో తమ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలకు 50 కుర్చీలు అందించారు. అలాగే 1,2,3,తరగతుల విద్యార్థులకు నోట్ బుక్స్ అందించారు. కార్యక్రమంలో సంస్థ సభ్యులు సోమశేఖర్, జంగం రాజేశ్వరి, నూత్పల్లి సంగీత, గురజాల నవీన్, సోక్కల వినయ్, బొంపల్లి మహేష్, నూతుల యుగేందర్, ఏనుగు నవీన్, ఉపాధ్యాయులు, గ్రామస్థులు,విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

ఈరవత్రిని కలిసిన టిఎన్జీవోఎస్ బందం

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ జిల్లా కేంద్రానికి స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా విచ్చేసిన మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ ఈరవత్రి అనిల్‌ను గురువారం నిజామాబాద్ నగరంలోని ఆర్ అండ్ బి అతిథి గహంలో టీఎన్జీవోఎస్ బందం మర్యాదపూర్వకంగా కలిశారు. ఎంప్లాయిస్ జేఏసీ పక్షాన మర్యాదపూర్వకంగా కలిసి, శాలువాతో ఘనంగా సన్మానించి బొకే అందజేశారు. స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసి, ఉద్యోగుల సమస్యలపై ఎంప్లాయిస్ జేఏసీ జిల్లా చైర్మన్ అలుక కిషన్, టీజీవో జిల్లా అధ్యక్షులు సంగం అమత్ కుమార్, టిఎన్‌జిఓఎస్ జిల్లా కార్యదర్శి నేతికుంట శేఖర్, జిల్లా కార్యవర్గ బందం చర్చించారు.

నేటికీ పేదలకందని స్వతంత్ర ఫలాలు

- తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి వెంకటేష్

నవతెలంగాణ-ఆర్మూర్



జెండాకు వందనం చేస్తున్న నాయకులు

స్వాతంత్రం వచ్చి 78 సంవత్సరాల పూర్తయినా స్వాతంత్ర ఫలాలు ఇంకా పేదలకు అందలేదని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి పల్లపు వెంకటేష్ అన్నారు. 78వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా గురువారం పట్టణంలోని శాస్త్రి నగర్‌లో కార్యాలయం ముందు జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. స్వాతంత్రంవచ్చి 78సంవత్సరాలు పూర్తయినా దేశంలో పేదరికం రోజురోజుకు పెరుగుతుందన్నారు. దేశాన్ని ఏలుతున్న పాలకులు కార్పొరేటీకరణకు ప్రాధాన్యత ఇస్తూ కార్పొరేట్ల ఆస్తులు పెంచుతున్నారే తప్ప ప్రజలకు ఏమాత్రం మేలు చేయడం లేదని అన్నారు. దేశ సంపద మొత్తాన్ని కార్పొరేట్ శక్తుల యొక్క ఆదాయాలు పెంచటానికి రాయితీల రూపంలో దోచుకోవటానికి చట్టాల రూపంలో మేలు చేస్తున్నారన్నారు. పేదలను ఆదుకోవడానికి దేశ సంపదను సద్వినియోగం చేయటం లేదు పైగా పేదలపై భారాలు వేయటమే పనిగా పెట్టుకొని పెట్టుబడిదారులకు కొమ్ము కాస్తున్నారని అన్నారు. పంట కు మద్దతు ధర చట్టసభల్లో చట్టం చేయటానికి సిద్ధంగా లేరని తెలిపారు. పైగా వ్యవసాయ రంగాన్ని పూర్తిగా కార్పొరేట్ శక్తులకు అప్పజెప్పాలని చూస్తున్నారని అన్నారు. దేశ సంపదను పేద ప్రజల కోసం ఇచ్చినప్పుడు మాత్రమే దేశం అభివద్ధి చెందుతుందని అన్నారు. పేదలకి ఇల్లు ఇళ్ల స్థలాలు, పరిశ్రమలో కాంటాక్ట్ కార్మికులను పర్మినెంట్, పేదలపై భారాలు వేయకుండా కార్పొరేట్ శక్తుల నుండి ప్రభుత్వానికి రావలసిన బకాయిలను వసూలు చేసి ప్రజల ఆర్థిక శక్తిని పెంచాల్సిన అవసరం ఉంది అని అన్నారు. దేశ వనరుల కోసం పేద ప్రజలు మరో పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ కూతాడి ఎల్లయ్య, తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు భూమేశ్వర్, ఐద్వా మహిళా సంఘం జిల్లా కార్యదర్శి సుజాత, కెవిపిఎస్ నాయకులు బి రవి, నవీదు, సాయిలు, హసీనా, శ్రావణ్ కుమార్, లక్ష్మణ్ కుల్దీప్ శర్మ ఓంకార్ తదితరులు పాల్గొన్నారు.

పేదలకు ఫలాలు అందడమే నిజమైన స్వాతంత్రం

- ఆటో యూనియన్ జిల్లా అధ్యక్షులు కటారి రాములు

నవతెలంగాణ-కంఠేశ్వర్



జెండాకు వందనం చేస్తున్న నాయకులు, ఆటోడ్రైవర్లు

పేదలందరికీ స్వాతంత్ర ఫలాలు అందడమే నిజమైన స్వాతంత్రం స్వతంత్ర హక్కులతో కార్పొరేట్ ప్రైవేటీకరణ వ్యవస్థలను భూస్థాపితం చేయాలని ఆటో యూనియన్ జిల్లా అధ్యక్షులు కటారి రాములు అన్నారు. స్థానిక మినీ ట్యాంక్ బండ్‌లోని ఆటో యూనియన్ స్టాండ్ వద్ద జాతీయ జెండాను సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు రమేష్ బాబు గురువారం ఎగరవేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు రమేష్ బాబు మాట్లాడుతూ.. దేశానికి స్వాతంత్రం అందించిన వీరులను స్మరించుకోవాలని, వారి త్యాగాలను ప్రతి ఒక్కరూ ముందుకు తీసుకెళ్లాలని హితోపదేశం చేశారు. ఈ 78 వ సంవత్సరంలోనైనా కడు పేదలకు కూడు, గూడు, గుడ్డ కనీస అవసరాలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించాలని అన్నారు. అదే విధంగా కార్మికులకు 12 గంటల పని నుండి 8 గంటల పనిని తగ్గించి ఉపశమనం కలిగించాలని అన్నారు. కార్యక్రమంలో ఆటో యూనియన్ నగర అధ్యక్షులు కష్ణ, నాయకులు ముజీబ్, యూసఫ్, సాజిద్, జావేద్ భాయ్, వాజిద్ ఖాన్ తదితర నాయకులు పాల్గొన్నారు.

స్నేహ సొసైటీలో జాతీయ జెండా ఆవిష్కరణ

నవతెలంగాణ-కంఠేశ్వర్



జెండా వేడుకల్లో పాల్గొన్న స్నేహసొసైటీ కార్యదర్శి, సిబ్బంది

78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రీ కన్స్ట్రక్షన్ ఆధ్వర్యంలో స్నేహ సొసైటి దివ్యాంగుల పాఠశాల వివిధ ప్రాజెక్టుల కార్యాలయంలో జాతీయ జెండా ఎగురవేశారు. ముందుగా వీక్లీ మార్కెట్ లోని హెచ్ఐవి ఏఐడీఎస్ నివారణ ప్రాజెక్టు కార్యాలయంలో జాతీయ జెండా ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ టి ఐ ప్రాజెక్ట్ డైరెక్టర్ సిద్దయ్య, సొసైటీ కార్యవర్గం సుధాకర్, ప్రాజెక్టు మేనేజర్ మోహిజ్ అహ్మద్, హెచ్ ఆర్ జి తదితరులు పాల్గొన్నారు. అనంతరం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి ఆవరణలో గల సఖి కేంద్రంలో జాతీయ జెండాను ఎగరవేశారు కార్యక్రమంలో సెంటర్ అడ్మినిస్ట్రేటర్ భానుప్రియ, సిబ్బంది పాల్గొన్నారు. గౌతమ్ నగర్ లో గల అంధుల పాఠశాల బైపాస్ రోడ్ లోపల ఇలా అందుల వనరుల కేంద్రం లో జాతీయ జెండాను ఎగరవేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ జ్యోతి అందుల పాఠశాల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం మారుతి నగర్‌లోగల మానసిక దివ్యాంగుల పాఠశాలలో జాతీయ జెండా ఎగురవేసి దివ్యాంగ విద్యార్థులతో సాంస్కతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఉపాధ్యాయులు వివిధ జాతీయ నాయకుల గురించి విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ఆటల పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల కమిటీ చైర్మన్ బాబు గౌడ్, స్నేహ సొసైటీ కార్యదర్శి సిద్దయ్య, ప్రిన్సిపాల్ జ్యోతి, వైస్ ప్రిన్సిపాల్ రాజేశ్వరి, కార్యవర్గ సభ్యులు సుధాకర్ విశ్రాంత ఏఎస్ఐ జీవన్ పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ అటవీ రేంజ్ అధికారిగా రవీందర్ నాయక్

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి



ప్రశంసాపత్రం అందుకుంటున్న ఎఫ్ఆర్‌వో

జిల్లా కేంద్రంలో గురువారం నిర్వహించిన 78వ స్వాతంత్ర దినోత్సవం వేడుకల సందర్భంగా ఉత్తమ అటవీ రేంజ్ అధికారిగా కమ్మర్ పల్లి అటవీ రేంజ్ అధికారి రవీందర్ నాయక్ అవార్డును అందుకున్నారు. పరేడ్ గ్రౌండ్లో నిర్వహించిన స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో తెలంగాణ రాష్ట్ర ఖనిజాభివద్ధి సంస్థ చైర్మన్ ఈరవత్రి అనిల్ కుమార్ చేతులమీదుగా రవీందర్ నాయక్ ఉత్తమ రేంజ్ అధికారిగా అవార్డును అందుకున్నారు. రేంజ్ పరిధిలో అటవీ సంరక్షణ, అడవుల పెంపకంలో పురోగతి సాధించినందుకు, రేంజ్ పరిధిలో పలు కార్యక్రమాలు చేపట్టడం ద్వారా జిల్లా అధికారుల ద్వారా ప్రభుత్వ ఉత్తమ ప్రశంస పత్రంను అందుకున్నారు. ఈ సందర్భంగా రేంజ్ కార్యాలయ సిబ్బంది ఆయనకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హన్మంత్, సీపీ కల్మేశ్వర్, రాజకీయ ప్రముఖులు, ఎమ్మెల్యేలు, నాయకులు పాల్గొన్నారు.

ఖిల్లా రామాలయం సందర్శించిన ఎల్వీప్రసాద్ వైద్యశాల బందం

నవతెలంగాణ-డిచ్‌పల్లి



చారిత్రాత్మక పురాతనమైన ఖిల్లా డిచ్‌పల్లి గ్రామంలోని అలయం ను గురువారం నిర్మల్ జిల్లా ముథోల్‌కు చెందిన ఎల్వీ ప్రసాద్ నేత్ర వైద్యశాల సభ్యులు సందర్శించారు. ఖిల్లా రామాలయంలో ప్రత్యేక పూజలు చేసిన నేత్ర వైద్య సిబ్బంది ఆలయ చరిత్రను, కట్టడాల గురించి ప్రధాన అర్చకులను అడిగి తెలుసుకున్నారు. ఆలయ నిర్మాణం చూసి సభ్యులు మంత్రముగ్ధులయ్యారు.

పలువురిని పరామర్శించిన బిజెపి జిల్లా అధ్యక్షులు

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

మండలంలోని బ్రాహ్మణపల్లి, గన్యా తండా గ్రామాల్లో పలువురిని బీజేపీ జిల్లా అధ్యక్షుడు కుల చారి దినేష్ గురువారం పరామర్శించారు. బ్రాహ్మణపల్లి గ్రామంలో అనారోగ్యంతో చికిత్స పొందిన భారతీయ జనతా పార్టీ కార్యకర్త మారుపాక అశోక్‌ను పరామర్శించారు. అనంతరం ఇటీవలే గుండెపోటుతో మరణించిన భారతీయ జనతా పార్టీ కార్యకర్త జంగం గోపి కుటుంబాన్ని, సీనియర్ నాయకులు ఉట్నూర్ గంగాధర్ తండ్రి ఇటీవలే మరణించినందున వారి కుటుంబాన్ని పరామర్శించారు. గన్యాతాండకు చెందిన బూత్ అధ్యక్షులు మోహన్ తల్లి మరణించగా వారి కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించారని మండల బిజెపి నాయకులు కొప్పు రాజేందర్ తెలిపారు. ఆయన వెంట నాయకులు శ్రీనివాస్ గౌడ్, జగడం పోషన్న, ఈర్పు అశోక్, కొప్పు రాజేందర్, తిరుపతి రెడ్డి, కిషన్ నాయక్, రవిరాజ్, సురేష్, పద్వీరాజ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

పైపుల రాజారెడ్డి సేవలు మరువలేనివి

- బీఆర్ఎస్ జిల్లా మాజీ అధ్యక్షులు జీవన్‌రెడ్డి

నవతెలంగాణ-ఆర్మూర్



నివాళ్లు అర్పిస్తున్న జీవన్‌రెడ్డి, తదితరులు

సామాజిక సేవకుడు పైపుల రాజారెడ్డి సేవలు ఎప్పటికీ మరువలేనివని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే ఆశన్న గారి జీవన్ రెడ్డి అన్నారు. మండలంలోని అంకాపూర్ గ్రామ లాలన వద్ధాశ్రమం లో పైపుల రాజారెడ్డి చిత్రపటానికి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో నియోజకవర్గ మాజీ ఇంచార్జ్ రాజేశ్వర్ రెడ్డి, గ్రామ మాజీ సర్పంచ్ కిషోర్ రెడ్డి, విజయ్ విద్యాసంస్థల అభినేత్రి డాక్టర్ అమత లత తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ కమ్మర్‌పల్లి గ్రామ శాఖ అధ్యక్షుడిగా నరేందర్

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

భారత రాష్ట్ర సమితి కమ్మర్‌పల్లి గ్రామ శాఖ అధ్యక్షులుగా కొంటికంటి నరేందర్ ఎన్నికయ్యారు. గురువారం మండల కేంద్రంలోని ఆ పార్టీ మండల కార్యాలయంలో నిర్వహించిన గ్రామ కార్యకర్తల విస్తత స్థాయి సమావేశంలో ఈ మేరకు నరేందర్‌ను గ్రామ శాఖ అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం నాయకులు, కార్యకర్తలు నరేందర్‌ను అభినందించి శాలువాతో సత్కరించారు. గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ ప్రతిష్టతకు తన వంతు శక్తివంచన లేకుండా కషి చేస్తానని పేర్కొన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు గడ్డం స్వామి, మైలారం సుధాకర్, బద్దం రాజశేఖర్, మల్యాల సుభాష్ గౌడ్, కొత్తపల్లి రఘు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సైన్స్ మెటీరియల్ కోసం రూ.30వేల విరాళం

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండలంలోని ఉప్లూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సైన్స్ మెటీరియల్ కోసం గ్రామానికి చెందిన రిటైర్డ్ ఆర్టీసీ కండక్టర్ ఎలుక రాజగౌడ్ కుమారుడు ఎలుక రంజిత్ గౌడ్ రూ.30వేలు విరాళంగా అందజేశారు. ఈ మేరకు విరాళం మొత్తాన్ని నగదు రూపంలో గురువారం పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో రిటైర్డ్ ఆర్టీసీ కండక్టర్ ఎలుక రాజగౌడ్ ప్రధానోపాధ్యాయులు కే.రాజన్నకు అందజేశారు. ప్రధానోపాధ్యాయులు రాజన్నకు కతజ్ఞతలు తెలిపారు

పూర్వ విద్యార్థుల విరాళం

నవతెలంగాణ-డిచ్‌పల్లి

2018-19లో అరవ తరగతి నుండి పదోతరగతి వరకు చదివిన ఇద్దరు పూర్వ విద్యార్థులు వారు చదువుకున్న పాఠశాలకు తమ విశాల హదయంతో విరాళాన్ని గురువారం ప్రకటించారు. ఖిల్లా డిచ్ పల్లి గ్రామానికి చెందిన నీరుండాలి కిరణ్ స్వాతంత్ర్య దినోతవం సంధర్భంగా 10, పదివేల రూపాయల విలువగల బహుమతులను అందజేశారు. అదేవిధంగా అంబాయి నిఖిల్ 12 వేల రూపాయల విలువ గల 30 స్పోర్ట్స్ డ్రెస్సులను అందజేశారు. వారికి ప్రిన్సిపాల్ గణేష్ కుమార్, ఉపాధ్యాయలు అభినందనలు తెలిపారు.

ప్రెసిడెన్సీ పాఠశాలలో విద్యార్థుల ప్రదర్శనలు

- అభినందించిన పాఠశాల చైర్‌పర్సన్ శమంత రెడ్డి



నవతెలంగాణ-మోపాల్

మోపాల్ శివారులో గల ప్రెసిడెన్సీ పాఠశాలలో గురువారం 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. దీనిలో భాగంగా 6వ తరగతి నుండి 10వ తరగతి వరకు బాలబాలికలు తమ కళానైపుణ్యంతో 'ఆర్టికులేట్' అనే వినూత్న ప్రయత్నంతో చిత్రలేఖనం, పాట పెయింటింగ్, గ్లాస్ పెయింటింగ్, సాండ్ ఆర్ట్స్ వంటి అంశాలతో ప్రస్తుత ప్రపంచం ఎదుర్కొంటున్న సమస్యలు, వాటి పరిష్కారాలను అద్భుతంగా ప్రదర్శించారు. వీటితో పాటు 'నీతి ఆయోగ్' ద్వారా అటల్ టింకరింగ్ ల్యాబ్' ప్రారంభించి నాలుగు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆటోమేటిక్ సెన్సార్ లాక్, బూమ్ బారియర్, గ్యాస్ లీకేజ్ సిస్టమ్, టెంపరేచర్ డిటెక్షన్ సిస్టమ్, హుమనాయిడ్, 3డి ప్రింటర్ మాగ్నెటిక్ మిక్సర్, వాయిస్ కంట్రోల్డ్ కారు, ఇంటెలిజెంట్ రెయిన్ డిటెక్షన్ సిస్టమ్ వంటి ప్రాజెక్టులతో అబ్బురపరిచారు. కార్యక్రమంలో విదార్థుల తల్లిదండ్రులు పాల్గొని ఉపాధ్యాయ బందాన్ని అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్‌పర్సన్ ఎల్లా శమంతరెడ్డి, ప్రిన్సిపాల్ ఆర్. పవన్ కుమార్ విద్యార్థులను, ఉపాధ్యాయులను అభినందించారు.

కాంగ్రెస్ పార్టీలో చేరిన తాజా మాజీ సర్పంచ్

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మెండోర మండలం దూదిగాం తాజా మాజీ సర్పంచ్ సుజాత పసుల శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. గురువారం బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్‌కుమార్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రజాపాలన మెచ్చి, కాంగ్రెస్ పార్టీ తోనే తెలంగాణ ప్రజలకు న్యాయం జరుగుతుందని బాల్కొండ నియోజకవర్గంలో ముత్యాల సునీల్ కుమార్ నాయకత్వంలో పనిచేయడానికి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు సుజాత పసుల శ్రీనివాస్ తెలిపారు. కార్యక్రమంలో సరికల రాజారెడ్డి, శ్రీను, రఫీ, రాజేందర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నిజామాబాద్-కామారెడ్డి
శుక్రవారం | ఆగస్టు 16, 2024 | www.navatelangana.com

ఆర్మూర్ వాసికి ఉత్తమ గైనకాలజిస్ట్ అవార్డు

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణ వాసి డాక్టర్ ఎం.శ్రీలత బెస్ట్ గైనకాలజిస్ట్ అవార్డు స్వతంత్ర దినోత్సవం సందర్భంగా గురువారం అందుకున్నట్టు సంజీవని హాస్పిటల్ యాజమాన్యం తెలిపారు. కామారెడ్డి జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అందుకున్నారని, గతంలో గవర్నమెంట్ హాస్పిటల్‌లో గైనకాలజిస్ట్‌గా పని చేశారని తెలిపారు. ప్రస్తుతం బాన్సువాడ గవర్నమెంట్ హాస్పిటల్‌లో గైనకాలజిస్ట్‌గా పని చేస్తున్నారు. ఆమె చేసిన విశిష్ట సేవలకు గాను ఈ అవార్డును కలెక్టర్ చేతుల మీదుగా అందుకోవడం అభినందనీయమని అన్నారు. ఈ సందర్భంగా సంజీవని హాస్పిటల్ యాజమాన్యం శుభాకాంక్షలు తెలిపారు.



అవార్డు అందుకుంటున్న డాక్టర్ శ్రీలత

సందడిగా మార్కెట్

- వరలక్ష్మి వ్రతం సందర్భంగా కిక్కిరిసిన గాంధీచౌక్

నవతెలంగాణ-నిజామాబాద్

వరలక్ష్మీ వ్రతం సందర్భంగా నిజామాబాద్ జిల్లా కేంద్రంలో ఒకటో పోలీసు స్టేషన్ ఏరియా జనాలతో కిక్కిరిసింది. శుక్రవారం వరలక్ష్మీ వ్రతం కావడంతో కొబ్బరి కాయలు, పూలు, పూజసామన్ కోసం ప్రజలు మార్కెట్‌కు వచ్చారు. దీంతో ట్రాఫిక్‌కు అంతరాయం కాకుండా ట్రాఫిక్ కానిస్టేబుల్ అబ్దుల్ వాహన దారులను వాహనాలను రోడ్డుపై పెట్టకుండా ప్రజలకు ఇబ్బంది కాకుండా చూస్తున్నారు. మరోవైపు పూలు, పండ్ల రేట్లను పెంచి విక్రయించారు. డజన్ రూ.30ఉండే అరటిపండ్లను రూ.50కి విక్రయించారు. చామంతి, గులాబి వంటి పూలను పావుకిలో 100వరకు విక్రయించారు.



ఉత్తమ అవార్డు అందుకున్న ఇసి సాగర్

నవతెలంగాణ-మోపాల్

మండల ఇంజినీరింగ్ కన్సల్టెంట్ సాగర్ 78వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సాయగౌడ్ చేతుల మీదుగా ఎంజి ఎన్ఆర్ ఈజి ఏస్ భాగంగా అవార్డు అందుకున్నారు.



అవార్డు అందుకుంటున్న ఇసి సాగర్

రుణమాఫీలో రైతుల గుండెల్లో నిలిచిన సీఎం

- ఆర్మూర్ చిన్న బాలరాజ్

నవతెలంగాణ-ధర్పల్లి

తెలంగాణ రాష్ట్ర రైతాంగానికి నేటి స్వాతంత్ర దినోత్సవం చాలా గొప్పదని, రైతుల గుండెల్లో చిరస్మరణీయంగా చరిత్రలో నిలిచిపోయే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రుణమాఫీతో రైతుల గుండెల్లో నిలిచిపోయారని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆర్మూర్ చిన్న బాలరాజ్ అన్నారు. గురువారం స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా అయన మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. చరిత్రలో ఎన్నడులేని విధంగా రూ.2లక్షల రుణమాఫీ చేసి రైతంగాన్ని ఆదుకొని రేవంత్‌రెడ్డి చరిత్ర సృష్టించారని అన్నారు. నేటి పరిస్థితుల్లో రూ.2లక్షలు ఎంతో అవసరాలను తీరుస్తుందని, ఇచ్చిన మాటకు కట్టుబడి, సహసోపేతమైన నిర్ణయం తీసుకొని, దానిని నెరవేర్చడంలో ఘనుడు అనుపించుకున్నాడని తెలిపారు. రుణమాఫీతో ప్రతి పక్షాల నోరు ముపించిన గొప్ప వ్యక్తి అన్నారు. త్వరలో పేదలకు రేషన్ కార్డులు జారీ చేయనుందని, పేదలకు ఇండ్ల మంజూరి కానున్నాదని అన్నారు. కార్యక్రమంలో నాయకులు మిట్టపల్లి గంగారెడ్డి, పుప్పాల సుభాష్, బొక్కల బాలయ్య, లింబాగౌడ్, అజీజ్, అనిస్, పాల్గొన్నారు.

రైతులకు రుణమాఫీ చెక్కులు అందజేత

నవతెలంగాణ-రెంజల్

రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రెండు విడుతల రుణమాఫీ చెక్కులను రైతులకు అందజేసినట్టు రెంజల్ సింగిల్ విండో చైర్మన్ మొయినుద్దీన్ తెలిపారు. రెంజల్ సొసైటీకి సుమారు 400 మందికి రుణమాఫీ అయినట్టు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్లు అగ్గు నారాయణ, ఖదీర్ పాషా, డైరెక్టర్ సాయిలు, చంద్రకళ, అంచె సుధాకర్, మన్నె సావిత్రి, సీఈఓ రాము, ఇంతియాజ్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

కుళ్లిపోయిన మృతదేహం లభ్యం

నవతెలంగాణ-నిజాంసాగర్

మండలంలోని నర్సింగ్‌రావుపల్లి గ్రామ శివారులోని నేషనల్ హైవే 161 కల్వర్టు కింద గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం కుళ్లిపోయిన స్థితిలో లభ్యమైందని నిజాంసాగర్ ఎస్ఐ సుధాకర్ తెలిపారు. వ్యక్తి వయస్సు సుమారు 45 నుంచి 50 మధ్యలో ఉంటుందని, తెలుపు రంగు షర్టు, ధోతి ధరించి ఉన్నాడని ఎస్ఐ పేర్కొన్నారు. వ్యక్తి వివరాలు తెలిస్తే నిజాంసాగర్ పోలీస్‌స్టేషన్‌లో తెలపాలని సూచించారు. 8712686172 నిజాంసాగర్ ఎస్సై, 8712686170 సీఐ బాన్సువాడ నెంబర్లకు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని పేర్కొన్నారు.

పది మండల టాపర్‌గా నిలిచిన గోపాలకు సన్మానం

నవతెలంగాణ-గాంధారి

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుకొని 2023-24 సంవత్సరంలో పదో తరగతి పరీక్ష ఫలితాల్లో మండల టాపర్‌గా నిలిచిన గోపాలను స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా సన్మానించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బందం నాయకులు పాల్గొన్నారు.

కమ్మర్‌పల్లి మండల సమైక్య సభ్యులకు అభినందన

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

స్త్రీనిధి 11వ వార్షిక సమావేశంలో రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రంలోనే ఉత్తమ మండల సమాఖ్య విభాగంలో మొదటి బహుమతి పొందిన కమ్మర్‌పల్లి మండల సమైక్య సభ్యులను కాంగ్రెస్ పార్టీ బాల్కొండ నియోజకవర్గ ఇంచార్జి ముత్యాల కుమార్ అభినందించారు. మండలంలో రుణాల పంపిణీ, రికవరీ, ఆదాయ అభివృద్ధి కార్యక్రమాల ఏర్పాటు వంటి అంశాలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచినందుకు రాష్ట్ర స్థాయిలో ఉన్న మొత్తం 594 మండలాల్లో కమ్మర్‌పల్లి మండలం మొదటి స్థానంలో నిలిచింది. రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి సీతక్క చేతుల మీదుగా మండల ఐకెపి ఎపిఎం కుంట గంగాధర్ మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు రోజా రాణిలు ప్రశంసా పత్రం, జ్ఞాపిక అందుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం అందించిన ప్రశంసా పత్రం, జ్ఞాపికను సునీల్‌కుమార్‌కు అందించారు. కార్యక్రమంలో మండల సమైక్య అధ్యక్షురాలు రోజా రాణి, సీసీలు రవికుమార్, శ్రీనివాస్, నవీన్, భాగ్యలక్ష్మి, పీర్య, అలేఖ్య, ఓబీలు, తదితరులు పాల్గొన్నారు.

నేటికీ తిండి, ఇండ్లు లేని దీనస్థితిలో ప్రజలు

- ఐద్వా జిల్లా కార్యదర్శి సుజాత

నవతెలంగాణ-ఆర్మూర్

దేశానికి స్వాతంత్రవచ్చి 78ఏండ్లు కావస్తున్నా దేశ ప్రజలు తినడానికి తిండి, ఇల్లు లేని దీనస్థితిలో ఉన్నారని ఐద్వా జిల్లా కార్యదర్శి సుజాత అన్నారు. గురువారం పట్టణంలోని సుందరయ్య కాలనీలో జెండా ఆవిష్కరించారు. నేటి పాలకులు రైల్వే, ఆర్టీసీ, బిఎస్ఎన్ఎల్, బొగ్గు గనులు, ఎల్ఐసి, ప్రభుత్వ సంపదను ప్రైవేటీ కంపెనీలకు అనుకూలంగా మారుస్తూ ప్రజలపై భారాలు మోపుతున్నారన్నారు. దేశానికి పథకాలు సాధించినటువంటి మల్ల యోధులు లైంగిక వేధింపులకు గురవుతుంటే మణిపూర్‌లో మహిళలని నగ్నంగా ఊరేగింపు చేస్తే, చిన్నపిల్లలపై గుడిలో బడిలో అత్యాచారాలకు గురవుతున్నా భారత్ బంద్ ప్రకటించలేదన్నారు. కానీ పక్క దేశంలో మహిళలపై దాడులు జరుగుతున్నాయని భారత్ బంద్ చేశారని తెలిపారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి హసీనా బేగం, సభ్యులు అశ్వత్ బేగం, మస్రత్ బేగం, లక్ష్మి, సరోజ, బస్తీ వాసులు పాల్గొన్నారు.

కార్యదర్శిని సన్మానించిన గ్రామస్తులు

నవతెలంగాణ-బోధన్

సాలూరా మండలంలోని ఖాజాపూర్ గ్రామ సెక్రెటరీగా నూతనంగా బదిలీపై వచ్చిన బాధ్యతలు చేపట్టిన శైలజకు ఖాజాపూర్ గ్రామస్థులు గురువారం ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు ఖాజపూర్ అశోక్, ఛిద్రపు రాములు, డిష్ రమేష్ మోహన్, చిద్రపు లక్ష్మణ్, లస్మన్న, మరోతిరావు పటేల్, హన్మంత్‌రావు పట్వారీ, చిద్రపు గంగారం, చింతం నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నగదు పురస్కారాలు అందజేత

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండలంలోని ఉప్లూర్ గ్రామానికి చెందిన డాక్టర్ ఎనుగందుల గంగాధర్ కుమారుడు అమెరికాలో ఉంటున్న ఎన్నారై ఎనుగందుల చక్రవర్తి స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు నగదు, పురస్కారాలను గురువారం అందజేశారు. 2023-24 పదవ తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి టాపర్స్‌గా నిలిచిన విద్యార్థులకు నగదు, పురస్కరాలను అందించారు. ఎండీ సోహేన్, బసిరి రోనాడోలకు రూ.10వేల చొప్పున, సిహెచ్. శశికాంత్‌కు రూ.5వేలు ప్రైస్ అందజేశారు. నగదు పురస్కారాలను స్థానిక ఆయన స్నేహితులు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే.రాజన్న, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు, పాల్గొన్నారు.

నేడు గౌడ-గీతన్నల చైతన్య యాత్ర

- బోధన్ నుంచి ప్రారంభం
- తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం
- రాష్ట్ర సలహాదారులు పెద్దివెంకట రాములు

నవతెలంగాణ-కంఠేశ్వర్

సర్దార్ సర్వాయి పాపన్న జయంతి సందర్భంగా తెలంగాణ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ ఈ నెల 2వ తేదీ నుంచి 18వ తేదీ వరకు గౌడ-గీతన్నల చైతన్య యాత్ర అమరుల యాదిలో జరపాలని తలపెట్టిందని తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర సలహాదారులు పెద్దివెంకట రాములు తెలిపారు. గురువారం నాందేవాడ తెలంగాణ కల్లు గీత కార్మిక సంఘం జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. గౌడ-గీతన్నల చైతన్య యాత్ర అమరుల యాదిలో భాగంగా నిజామాబాద్ జిల్లా అమరుల యాదిలో గౌడ-గీతన్నల చైతన్య యాత్ర ఈ నెల 16న బోధన్ నుంచి ప్రారంభమవుతుందని తెలిపారు. ఈ ప్రారంభ సమావేశానికి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు, రాష్ట్ర సహాయ కార్యదర్శి రమేష్ గౌడ్లు పాల్గొంటారని తెలియజేశారు. ఈ యాత్రలో వివిధ మండలాలు తిరుగుతూ జిల్లాలోని గీతన్నల సమస్యలు తెలుసుకుంటూ గీత కార్మికులను చైతన్యం చేస్తూ గౌడ-గీత కార్మికులను కలుస్తూ బోధన్ నుండి రుద్రూరు, వర్ని, మోస్రా, కొత్తపేట, నిజామాబాద్, మాక్లూర్, నందిపేట, డొంకేశ్వర్, ఆలూర్, ఆర్మూర్, వేల్పూర్, మోర్తాడ్, కమ్మర్పల్లి, భీమ్గల్, భీంగల్ మండలం మేండోరలో ముగింపు కార్యక్రమం ఉంటుంది. కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నది. రాష్ట్ర సలహాదారులు పెద్ది వెంకట్రాములు, జిల్లా నాయకులు కోయెడ నర్సింలుగౌడ్, శ్రీరామ్‌గౌడ్, పాల్గొన్నారు.



మాట్లాడుతున్న పెద్దివెంకటరాములు

పలువురికి ఉత్తమ అవార్డులు

నవతెలంగాణ-విలేకరుల బృందం

పలువురు ప్రభుత్వ అధికారులకు, ఉద్యోగులకు ఉత్తమ సేవలను గుర్తించి స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకొని గురువారం జిల్లా కేంద్రంలో ఇందిరాగాంధీ స్టేడియంలో నిర్వహించిన ఉత్సవాల్లో భాగంగా ప్రశంసా పత్రాలను అందజేశారు.

గాంధారి : గాంధారి ఎస్ఐ ఆంజనేయులు ఉత్తమ పోలీస్ అవార్డు అందుకున్నారు.

మద్నూర్ : మద్నూర్ మండలంలో విధులు నిర్వహించే మద్నూర్ మేజర్ గ్రామపంచాయతీ గ్రామ కార్యదర్శి సందీప్ కుమార్, నూతనంగా ఏర్పడిన డోంగ్లి మండలంలోని హసన్ టాక్లి గ్రామ కార్యదర్శి సాయి కష్ట, మద్నూర్ ఉమ్మడి మండల ఉపాధి హామీ ప్రోగ్రాం అధికారి పద్మ ఉత్తమ సేవ పురస్కారాలు అందుకున్నారు. మద్నూర్ తహసీల్దార్ ఎండి ముజీబ్ ఉత్తమ సేవల పురస్కారానికి ఎంపికై పురస్కారాన్ని కలెక్టర్, జిల్లా ఉన్నతాధికారుల చేతుల మీదుగా అందుకున్నారు.

లింగంపేట్ : తహసీల్దార్ నరేందర్ ఉత్తమ తహసీల్దార్‌గా, ఐకెపి ఎపిఎం శ్రీనివాస్ ఉత్తమ ఏపీఎంగా ప్రశంసపత్రాలను అందుకున్నారు.

రామారెడ్డి : ఎంపీడీవో తిరుపతిరెడ్డి, ఎన్ఆర్ఈజీఎస్ కంప్యూటర్ ఆపరేటర్ శ్రీనివాస్, ఆర్ఐ వెంకట్‌రాజు, ఏఎస్ఐ సుభాషిని, పోలీస్ సిబ్బంది సాయిలు, తదితరులకు ప్రశంసాపత్రాలను అందుకున్నారు.



గాంధారి: ప్రవంసా పత్రం అందుకుంటున్న ఎస్సై



మద్నూర్‌లో...



లింగంపేట్‌లో...



రామారెడ్డిలో...

అంబేద్కర్ సేన జిల్లా కన్వీనర్ నియామకం

నవతెలంగాణ-భిక్కనూర్

కామారెడ్డి అంబేద్కర్ సేన జిల్లా కన్వీనర్‌గా మండలంలోని కాచాపూర్ గ్రామానికి చెందిన సురేష్ నియమితులయ్యారు. అంబేద్కర్ సేన ఆల్ ఇండియా సెక్రటరీ శ్రీనివాస్ నియామక పత్రాన్ని సురేష్‌కు అందజేశారు.

మాజీ ప్రజాప్రతినిధులకు సన్మానం

నవతెలంగాణ-ఎడపల్లి

మండల కేంద్రంలోని రైతు వేదికలో గురువారం స్థానిక ఉద్యోగ సంఘం ఆధ్వర్యంలో ఇటీవల ఐదు సంవత్సరాల కాలం పాటు పదవిలో ఉండి పదవీ కాలం పూర్తయిన నేపథ్యంలో జెడ్పి ఉపాధ్యక్షురాలు రజిత ఎల్లయ్య యాదవ్, ఎంపీపీ శ్రీనివాస్‌తో పాటు మాజీ ఎంపీటీసీలను సన్మానించారు.

నూతన ఉపాధ్యాయులకు, పంచాయతీ కార్యదర్శికి సన్మానం

నవతెలంగాణ-రామారెడ్డి

మండలంలో మోషన్‌పూర్ పాఠశాలకు బదిలీపై వచ్చిన ఉపాధ్యాయులకు, పంచాయతీ కార్యదర్శికి గ్రామస్తులు గురువారం శాలువాతో సన్మానించి, పుష్పగుచ్ఛాలు అందజేశారు. కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

పురాం ఫ్యామిలీ ఆధ్వర్యంలో అన్నదానం

నవతెలంగాణ-భిక్కనూర్

భిక్కనూరు పట్టణంలో ప్రతి గురువారం శ్రీ సాయి హనుమాన్ సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించే అన్నదాన కార్యక్రమంలో భాగంగా గురువారం భిక్కనూర్ పట్టణానికి చెందిన పురాం ఫ్యామిలీ ఆధ్వర్యంలో పురాం ఫ్యామిలీ సభ్యులు, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పురాం రాజమౌళి గాంధీ చౌక్ విగ్రహం వద్ద ఉన్న హనుమాన్ దేవాలయ ఆవరణలో వద్దులకు, నిరుపేద కుటుంబాలకు చెందిన వారికి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సాయి హనుమాన్ సేవా సమితి సభ్యులు, పాల్గొన్నారు.

అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం

నవతెలంగాణ-భిక్కనూర్

మండలంలోని కాచాపూర్ గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన అజీమ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతుండటంతో విషయం తెలుసుకున్న గ్రామానికి చెందిన అమ్మ ఫౌండేషన్ సభ్యులు 5 వేల ఆర్థిక సహాయాన్ని అజీమాకు అందజేశారు.

ఉత్తమ ఉద్యోగికి ప్రశంసపత్రం

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణ పంచాయతీ రాజ్ శాఖ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న శ్రీనివాస్ శర్మ (డిప్యూటి ఈఈపి ఆర్ సబ్ డివిజన్ బాల్కొండ) గురువారం స్వతంత్ర దినోత్సవ సందర్భంగా జిల్లా పోలీస్ పెరేడ్ మైదానంలో రాష్ట్ర ఖనిజ అభివృద్ధి సంస్థ చైర్మన్ ఈరవత్రి అనిల్ కుమార్, జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతుతో ఉత్తమ ఉద్యోగిగా ప్రశంస పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా పంచాయతీ రాజ్ శాఖ కార్యాలయ ఉద్యోగులు శ్రీనివాస్ శర్మకు శుభాకాంక్షలు తెలిపారు.



ప్రశంస పత్రం అందుకుంటున్న శ్రీనివాస్ శర్మ

ఉత్తమ తహసీల్దార్‌గా శ్రీకాంత్

నవతెలంగాణ-ముప్కాల్

78వ స్వతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలో నిర్వహించిన జిల్లాకేంద్రంలోని పరేడ్ గ్రౌండ్లో తెలంగాణ రాష్ట్ర మినరల్ వాటర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ఈరవత్రి అనిల్ కుమార్ చేతులమీదుగా పి.శ్రీకాంత్ ఉత్తమ తహసీల్దార్ అవార్డును గురువారం అందుకున్నారు. డిప్యూటీ తహసీల్దార్ అయిన పి.శ్రీకాంత్ తహసీల్దార్ హోదాలో మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం ద్వారా మంచి గుర్తింపుతో ఉత్తమ ప్రశంస పత్రంను అందుకున్నారు. మండలంలో పలువురు ఎమ్మార్వో శ్రీకాంత్‌కు అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో కలెక్టర్ రాజీవ్ గాంధీ హన్మంత్, సీపీ కల్మేశ్వర్, పలువురు రాజకీయ ప్రముఖులు, ఎమ్మెల్యేలు, పాల్గొన్నారు.

మధ్యాహ్నం భోజనం వంట కార్మికులకు సన్మానం

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

మండలంలోని పడకల్ గ్రామంలో మధ్యాహ్న భోజనం వంట కార్మికులను గురువారం సోషల్ జస్టిస్ ఫర్ హ్యూమన్ రైట్ కౌన్సిల్ జిల్లా కార్యదర్శి పసుల ప్రసాద్ శాలువాతో ఘనంగా సన్మానించారు. పాఠశాల క్రీడల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ప్రైమరీ పాఠశాల క్రీడలలో విజయం సాధించిన విద్యార్థులకు మొదటి, రెండవ బహుమతి పంపిణీ చేశారు. అనంతరం మధ్యాహ్నం భోజన కార్మికులకు సన్మానం చేశారు.

ప్రతిభావంతులైన విద్యార్థులకు నగదు పురస్కారం

నవతెలంగాణ-బోధన్

బోధన్ పట్టణంలోని రాకాసిపేట్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల (జెసి)లో గురువారం స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని కెనరా బ్యాంక్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విద్యా జ్యోతి స్కాలర్‌షిప్‌లను కెనరా బ్యాంక్ రీజనల్ మేనేజర్ సునీల్ కుమార్, హెచ్ఎం బాలచంద్రం విద్యార్థులకు అందించారు. ఈ స్కాలర్‌షిప్ అందుకున్న విద్యార్థులలో మీనాక్షి, సవిత, ప్రమీల, అనుష్క, లక్ష్మి ఉన్నారు. వీరికి పాఠశాల ఉపాధ్యాయులు ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఆర్.ఎం.సునీల్‌కుమార్ మాట్లాడుతూ.. సంవత్సరానికి 5000ల చొప్పున కెనరా బ్యాంక్ ద్వారా స్కాలర్‌షిప్ అందిస్తున్నామని తెలిపారు.

శ్రీ రచ్చ జగన్నాథ్ స్మారక ప్రతిభా పురస్కారాలు ప్రదానం

నవతెలంగాణ-మద్నూర్

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉర్దూ మీడియంలో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా శ్రీ రచ్చ జగన్నాథ్ స్మృతి సమితి తరపున 10వ తరగతిలో మండలంలో మొదటి రెండో గ్రేడ్ సాధించిన విద్యార్థులకు రచ్చ జగన్నాథ్ స్మారక ప్రతిభా పురస్కారాలు ఎస్సై విజయ్ కొండ చేతుల మీదుగా ప్రదానం చేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాంపల్లి మల్లేశం, రాజేందర్, రచ్చ జగన్నాథ్ స్మృతి సమితి ప్రతినిధి రచ్చ శివకాంత్, ఉపాధ్యాయులు బూతుల్, ఫాతిమా, షాయిన్ ఫాతిమా, భీమ్ తదితరులు పాల్గొన్నారు.

సరుకులు వితరణ

నవతెలంగాణ-బాల్కొండ

మండల పరిధిలోని కిసాన్‌నగర్ గ్రామంలో గల నచికేత ఆవాససేవా భారతి కేంద్రంలో గురువారం శాంభవి ట్రేడర్స్ వర్కర్స్ వారు సందర్శించారు. అనంతరం విద్యార్థులకు నిత్యవసర సరుకులను వితరణ చేశారు. 25 కేజీల బియ్యం, 5కిలోల కందిపప్పు, 5కిలోల పెసరపప్పు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నచికేత ఆవాసనికి ప్రతి ఒక్కరూ మానవతా దృక్పథంతో సహయ సహకార అందజేయాలని సూచించారు. వస్తువులను వితరణ చేసిన వారికి నచికేత ఆవాస నిర్వాహకులు విద్యార్థుల తరపున కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సంతోష్, దినేష్, అభి, అనిల్, శ్రీను, సల్మాన్, తదితరులు పాల్గొన్నారు.

78వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా రక్తదాన శిబిరం

నవతెలంగాణ-కామారెడ్డి

కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ వైద్యశాలలో గల రక్తనిధి కేంద్రంలో 78వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో లయన్స్ క్లబ్ కామారెడ్డి అధ్యక్షులు సీనియర్ న్యాయవాది శ్యాంగోపాల్ 75వ సారి రక్తదానం చేసి ఆదర్శంగా నిలిచినట్టు ఐవీఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్, రెడ్‌క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు తెలియజేశారు. రక్తదానం చేసిన రక్తదాతలకు ప్రశంసపత్రాలను అందజేశారు. కార్యక్రమంలో వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ రామ్‌సింగ్, ఆర్ఎంఓ డాక్టర్ శ్రీనివాస్, కామారెడ్డి రక్తదాతల సమూహ ఉపాధ్యక్షుడు జమీల్, లయన్స్ క్లబ్ సెక్రటరీ ప్రవీణ్ యాదవ్, లయన్స్ సీనియర్ సభ్యులు న్యాయవాదులు దామోదర్‌రెడ్డి, జయప్రకాష్, సభ్యులు శంకర్, నాగ సాయి, అంకం అరవింద్, సాయికుమార్, టెక్నీషియన్లు అమర్‌నాథ్, అరుణ్ పాల్గొన్నారు.

రచ్చ జగన్నాథ్ స్మారక ప్రతిభా పురస్కారాలు ప్రదానం

నవతెలంగాణ-బిచ్కుంద

మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యాభ్యాసం చేసిన 2024 సంవత్సరం పదవ తరగతి ఫలితాలలో ఉత్తమ గ్రేడులు సాధించిన విద్యార్థులకు రచ్చ జగన్నాథ్ స్మారక ప్రతిభా పురస్కారాలు సమితి ప్రతినిధి రచ్చ శివకాంత్ చేతుల మీదుగా ప్రదానం చేశారు. పుల్కల్ ప్రభుత్వ పాఠశాలలో 9.5 జీపీఏ సాధించిన విద్యార్థిని గౌరు ప్రమీల, బిచ్కుంద బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థిని 9.3 గ్రేడు సాధించిన షేఖ్ అఫ్ష, గుండె నేమ్లి విద్యార్థినులు భవాని, లావణ్య లకు మెడల్, మేమెంటో, ప్రశంసా పత్రాలతో పాటు వేయి రూపాయల నగదును పురస్కారం ప్రదానం చేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆనంద్, శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యాయులు మారుతి రావు, సందీప్, మనోహర్, భూమన్న, మల్లికార్జున్, దేవ్‌రావు, వైజయంతి, కవిత, శ్రీరామ్, సంతోష్‌రెడ్డి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

స్నేహితుల ఔదార్యం

నవతెలంగాణ-ముప్కాల్

మండల కేంద్రానికి చెందిన కంచు లావణ్య వారంరోజుల క్రితం గుండెపోటుతో మృతి చెందారు. లావణ్య భర్త కంచు రాములు గతంలో కరోనా సమయంలో మరణించారు. దంపతుల మృతితో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. వీరికి ఇద్దరు కూతుళ్లు కాగా పెద్ద కూతురుకి గత కొద్దిరోజుల క్రితం వివాహం చేశారు. రెండవ కూతురు ప్రస్తుతం ముప్కాల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతోంది. లావణ్య మృతి విషయం తెలుసుకున్న పదోతరగతి బ్యాచ్ 1995-96 చెందిన మిత్రులందరు కలిసి రూ.26,500 ఆర్థిక సాయం కింద బాధిత కుటుంబానికి అందజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు జోగు నర్సయ్య, పూర్వ విద్యార్థులు, మాజీ సర్పంచ్ గణేష్, నవీన్ రెడ్డి, ప్రవీణ్, సాయారెడ్డి, గంగారాజ్యం, రాజేందర్, గోవర్ధన్, రాజేశ్వర్, వినయ్, లత, శ్రీలత, సువర్ణ, తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ సేవా పతకం అందుకున్న ఏఎస్ఐ

నవతెలంగాణ-బాల్కొండ

78వ స్వతంత్ర దినోత్సవం సందర్భంగా గురువారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన కలెక్టర్ పరేడ్ గ్రౌండ్లో తెలంగాణ రాష్ట్ర మినరల్ వాటర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ఈరవత్రి అనిల్ కుమార్ చేతులమీదుగా బాల్కొండ ఏఎస్ఐ శంకర్ ఉత్తమ సేవా పతకం అందుకున్నారు. ఈ సందర్భంగా సహచర సిబ్బంది ఏఎస్ఐ శంకర్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

ఏర్గట్ల ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన బి.రాము

నవతెలంగాణ-ఏర్గట్ల

ఏర్గట్ల నూతన ఎస్సైగా బి.రాము గురువారం బాధ్యతలను స్వీకరించారు. గత సంవత్సర కాలంగా ఇక్కడ పనిచేసిన ఎస్సై మచ్చేందర్ రెడ్డి బోధన్ టౌన్-1 కు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా నూతన ఎస్సై బి.రాము మాట్లాడుతూ...శాంతి,భద్రతల విషయంలో ఏర్గట్ల మండల ప్రజలు తనకు సహకరించాలని అన్నారు.

భీంగల్ ఎస్సైగా మహేష్ బాధ్యతలు

నవతెలంగాణ-భీంగల్

భీంగల్ ఎస్సైగా జి.మహేష్ బాధ్యతలు గురువారం చేపట్టారు. ఇటీవల జరిగిన బదిలీలలో ఇక్కడ పనిచేసిన హరిబాబు నందిపేట్‌కు బదిలీ కాగా అతని స్థానంలో నిజామాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఎస్సైగా విధులు నిర్వహించిన జి.మహేష్ ఇక్కడికి బదిలీపై వచ్చారు. శాంతి భద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని, గ్రామాలలో అపరిచిత వ్యక్తుల పట్ల జాగ్రత్తగా ఉండాలని అలాంటివారు కనిపిస్తే తమకు సమాచారం అందించాలని ఎస్సై తెలిపారు.

ధర్పల్లి ఎస్సైగా రామకృష్ణ

నవతెలంగాణ-ధర్పల్లి

దర్పల్లి ఎస్సైగా జె.రామకృష్ణ బుధవారం రాత్రి బాధ్యతలు స్వీకరించారు. గురువారం స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా స్టేషన్‌లో 78వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా అయన జెండా ఎగురావేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.. ఎంతో మంది త్యాగ మూర్తుల త్యాగ ఫలితమే ఈస్వాతంత్ర దినోత్సవ వేడుకలు కారకులని, మండల ప్రజలకు ఈసందర్భంగా స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

నూతన ఎస్ఐ బాధ్యతలు స్వీకరణ

నవతెలంగాణ-బాల్కొండ

బాల్కొండ నూతన ఎస్ఐ బి.నరేష్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. బజార్ హత్నూర్ పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐగా విధులు నిర్వహించిన నరేష్ ఇటీవల జరిగిన బాసర జోన్-2 ఎస్ఐ బదిలీలలో బాల్కొండకు బదిలీ అయ్యారు. ఇదివరకు బాల్కొండలో విధులు నిర్వహించిన మొహమ్మద్ యాసీర్ అర్ఫాత్ నిజామాబాద్ టూ టౌన్ కు బదిలీ అయ్యారు.

విద్యార్థులకు బహుమతుల ప్రదానం

నవతెలంగాణ-మద్నూర్

మండల కేంద్రంలోని సెట్ రాంప్రసాద్ ఇనాని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 78వ స్వాతంత్ర్య వేడుకల సందర్భంగా కళాశాల భూదాత ఇనాని కుటుంబీకులు ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరంలో మొదటి ర్యాంక్ సాధించిన వారికి 5,000 బహుమతి, అలాగే రెండవ ర్యాంక్ సాధించిన వారికి 3,000, ముడవ ర్యాంక్ సాధించిన వారికి 2,000, గణితంలో మొదటి స్థానం వచ్చిన వారికి 2,000 చొప్పున నగదు బహుమతులు శ్రీకుమార్ లక్ష్మీకాంత్ ఇనాని చేతుల మీదుగా విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కళాశాల లెక్చరర్స్, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

బదిలీపై వెళ్తున్న, నూతన ఎస్సైలకు సన్మానం

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

ఎస్సైగా విధులు నిర్వర్తించి బదిలీపై బోధన్ రూరల్ ఎస్సైగా వెళ్తున్న రాజశేఖర్‌ను, కమ్మర్‌పల్లి ఎస్సైగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్సై అనిల్ రెడ్డిలను కాంగ్రెస్ నాయకులు సన్మానించారు. గురువారం కమ్మర్‌పల్లి పోలీస్ స్టేషన్‌లో హాస కొత్తూర్ కాంగ్రెస్ పార్టీ కార్యవర్గం సభ్యులు స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ఎస్సైలు ఇరువురిని ఘనంగా సన్మానించారు. శాలువాలు కప్పి సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో హాస కొత్తూర్ గ్రామ శాఖ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బద్దం రవి, కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు మేకల క్రాంతి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు మోదిని శ్రీధర్, నాయిని పురుషోత్తం, ఏదుల రాజేందర్, మంద రాజీవ్ దాస్, సురేష్ పాల్గొన్నారు.